

సద్గురువు **లేని** వారికి ప్రతి రోజు **అమావాస్య**.

సద్గురువు **ఉన్న** వారికి ప్రతి రోజు **గురు పౌర్ణమి**.

* శిష్యుడు :- **వేదాంతం** అంటే?

సద్గురు :- సుపీరియర్ సైన్స్. బ్రహ్మజ్ఞానం. ఆత్మజ్ఞానం.

**వేదనలకు** అంతం

* శిష్యుడు :- కోరుకున్నంత మాత్రాన **దొరుకుతుందా?** నా రాతలో ఉండాలి కదా?

సద్గురు :- నీవు కోరుకున్నావు అంటేనే అది నీ **రాతలో** ఉన్నట్లే.

కాని అది నీకు దొరకక పోతే.... అది నీకు అవసరం **లేనట్లే**.

* శిష్యుడు :- 'నేను' తత్వాన్ని **ఎలా** తెలుసుకోవడం?

గురువు :- అదే **సకలాన్ని** తెలుసుకుంటుంది., మనం తెలుసుకునే ప్రశ్నే లేదు.

* శిష్యుడు :- బీజాక్షరాలను పలికేటప్పుడు ఉచ్చారణ **సరిగ్గా** ఉండాలని అంటారు కదా..

సద్గురు :- ఉయ్యాల్లో బిడ్డ ఏడ్చే ఏడుపులో ఏ **వ్యాకరణం** ఉంది?

తల్లి పరుగున వచ్చి తన గుండెలకు **హత్తుకుంటుంది** కదా!

అలా '**త్రికరణ శుద్ధి**'గా ఉండాలి భగవంతుని పట్ల., అంతేగాని

ఛందస్సు, ఉచ్చారణ, వ్యాకరణము, ప్రాసలు ఇవేవీ **చూడడు** భగవంతుడు.